ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..

6 శనివారం
8 మార్చి 2025

# నూతన మెనూ ప్రకారం పౌష్టికాహారం

## మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజానావ, , మంచిర్యాల :** విద్యార్థుల సంక్షేమంలో భాగంగా నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారం అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయం సముదాయంలో గల కలెక్టర్ సమావేశం మందిరంలో జిల్లా న్యూట్రిషన్ కమిషనర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం డైట్ చార్జీలను పెంచడం జరిగిందని విద్యార్థులకు సరైన పోషణ,ఆరోగ్యం కల్పించాలని ఆయన అన్నారు. అంగన్వాడి కేంద్రాలలో శారీరక మానసిక ఎదుగుదల లోపలు గల పిల్లలను గుర్తించి వారికి సకాలంలో పౌష్టికాహారంతో పాటు అవసరమైన మందులు అందించాలని సాధారణ స్థితి తీసుకురావాలని క్రమం తప్పకుండా విద్యార్థుల ఎత్తు బరువు పరిశీలన జరుగుతూ ఉండాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాల సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు రక్తహీనత ఆర్.బి.ఎస్. కె పరీక్షలు నిర్వహించి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు అంగన్వాడీ కేంద్రంలో ప్రీ స్కూల్ పిల్లల హాజరు శాతం పెంచాలని తెలిపారు అంగన్వాడీ కేంద్రాలు ప్రభుత్వ పాఠశాలను సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థుల సంక్షేమం దిశగా అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ శ్రీధర్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ అనిల్ సిడిపిఓలు విజయలక్ష్మి స్వరూప రాణి జిల్లా సమన్వకర్త బి రజిత మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు సూపర్వైజర్లు పోషణ్ అభియాన్ సిబ్బంది సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.




# అన్ని రంగాల్లో రాణించాలి

## విశ్రాంత అధ్యాపకురాలు సుజాత

**ప్రజానావ, ఆదిలాబాద్ :** మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని విశ్రాంత అధ్యాపకురాలు సుజాత సూచించారు. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లోని యాదవ సంఘ భవనంలో సీపీఐ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో 114వ అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం సదస్సుకు ఎన్ డబ్ల్యూఎఫ్ఐ ఆదిలాబాద్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కట్ట సునీతతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రపంచ విష సంస్కృతిలో అంగడి సరుకుగా అంగలను వ్యాపారం చేస్తూ పురుషాధిక్యత కొనసాగుతుందన్నారు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన దేశాలలో మహిళలు తము విలాస వ్యాపార వస్తులం కాదు మేం కూడా సంఘజీవులం దేనిలో తక్కువ కాదు అంటూ 1909 ఫిబ్రవరి 28న న శ్రామిక మహిళా జీవించే హక్కును కల్పించాలని డిమాండ్ తో మొదలైన రోజు అని సూచించారు. మహిళలపై జరుగుతున్న దాడులు అరికట్టడానికి ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని, షీటీం పకడ్బందీగా నిర్వహించాలని కోరారు. ఈ సందర్భంగా మహిళలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకురాళ్లు ఏ. సంగీత, ఎస్కే షబాన, ఆత్రం సంగీత, కట్ట స్వర్ణ, పుష్పలత, రేణుక, కల్పన, కంబ్లె ఆశ, ఎస్ కే ఐషా, నాశ్రీన్ బీ, రూబీ, సుశీల, కమల, మున్ని, ఆశ, తదితరులున్నారు.

# పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలని



**ప్రజానావ, నేరడిగొండ :** ప్రజలందరూ పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఇచ్చోడ సీఐ భీమేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని వడూరు గ్రామంలో శాంతి భద్రత పరిరక్షణపై ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో ఎలాంటి అవాంఛన్య సంఘటనలు జరగకుండా జాగ్రత్త పడాలని ప్రతి ఒక్కరూ శాంతిభద్ర సంరక్షణకు కట్టుబడి ఉండాలని ఆయన అన్నారు. సోషల్ మీడియాలో మతాల పేరిట రెచ్చగొట్టే మెసేజ్ వైరల్ చేస్తే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్సై ఎల్ శ్రీకాంత్, గ్రామ పెద్దలు, నాయకులు గ్రామస్తులు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ట్రాఫిక్ సమస్య తీర్చండి

**ప్రజానావ, బెల్లంపల్లి:** బెల్లంపల్లి పాత బస్టాండ్ నుంచి కాంట వరకు ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని ఏసీపీ రవికుమార్‌కు ఎంసీపీఐయూ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, పసులేటి వెంకటేష్ శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ట్రాఫిక్ సమస్య రోజురోజుకు పెరిగిపోతున్నదని, పుర విధుల్లో ట్రాఫిక్ సమస్య ప్రధాన సమస్యగా మారిందని, పార్కింగ్ స్థలం లేక రోడ్లపైనే వాహనాలు నిలుపుతున్నారని, దుకాణ యజమానులు సైతం షాపుల ముందు ఉన్న కాస్త స్థలాన్ని టీ షాపులకు, తోపుడుబండ్లకు, జ్యూస్ స్టాళ్లకు, కిరాయిలకిస్తూ పార్కింగ్ స్థలం లేకుండా చేస్తున్నారన్నారు. ప్రజల సౌకర్యార్థం పట్టణంలో పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆరెపల్లి రమేష్, మండల కార్యదర్శి అరపెల్లి సతీష్, పోలోజు రామకృష్ణ, శ్రీనివాస్ తదితరులు.

# మహిళా కానిస్టేబుళ్లకు సన్మానం




**ప్రజానావ, నర్సాపూర్(జీ):** మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం నర్సాపూర్ (జీ) పోలీస్ స్టేషన్ మహిళా కానిస్టేబుల్ మమత, విజయలక్ష్మి, షహనా బాను, వనితను ఎస్సై సాయికిరణ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వీరు విధుల పట్ల చూపిస్తున్న అంకిత భావాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రవీందర్, సాయన్న, వసంత్, కానిస్టేబుల్ మహేందర్, సంతోష్, కృష్ణ, చౌహన్, మోహన్, షాహిద్ తదితరులు పాల్గొన్నారు.

# నిరంతర కృషితో విద్యా సంస్థల అధినేతగా

**ప్రజానావ, మంచిర్యాల:** నిరంతరం కృషితో ట్రినిటీ పాఠశాల విద్యా సంస్థల అధినేతగా ఎదిగిన మహిళా సుమన జాన్ నేటి మహిళా లోకానికి స్ఫూర్తిదాయకం. మహిళ దినోత్సవం సందర్భంగా ప్రజానావ దినపత్రిక ప్రతినిధి నిర్వహించిన ఇంటర్వ్యూ లో ఆమె మాట్లాడారు.




**ప్ర : ముందుగా మీ గురించి, కుటుంబ నేపథ్యం గురించి చెప్పండి?**

జ: నా పేరు సుమన జాన్ నేను 30 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నాను మా ఆయన జాన్ థామస్ కరస్పాండెంట్ గా పని చేస్తున్నారు నాకు ఇద్దరు పిల్లలు ఒక అమ్మాయి ఒక అబ్బాయి.

**ప్ర : మేడం మీ విద్యాభ్యాసం గురించి చెబుతారా?**

జ: నా విద్యాభ్యాసం కేరళలో జరిగింది ఎమ్మే ఇంగ్లీష్,బిఈడి.

**ప్ర : మీరు వేలమంది విద్యార్థులకు విద్యను బోధిస్తూ ఎంతోమందికి ఉపాధిని కల్పిస్తున్నారు కదా! మీకు ఈ ప్రేరణ ఎలా లభించింది?**

జ : నాకు మొదటి నుండి ఇతరులకు సహాయం చేయాలని పేదలను ఆదుకోవాలని ఉండేది నేను పాఠశాలలో పని చేస్తూనే ఎంతో కష్టపడి ఈరోజు ఎంతో మంది విద్యార్థులకు విద్యను అందించారు ఉపాధ్యాయులకు కూడా ఉపాధిని కల్పించగలుగుతున్నాను అదంతా భగవంతుని ఆశీస్సులు.

**ప్ర: మహిళా దినోత్సవ సందర్భంగా ప్రస్తుత మహిళలకు మీరు ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారు?**

జ: మహిళలు స్వతహాగా తమ కాళ్లపై తాము నిల్చోకలగాలి అవసరార్థులకు సహాయం చేయాలి ఎవరో మనకు సహాయం చేస్తారని నిరీక్షించకుండా లక్ష్యసాధన కోసం నిత్యం ప్రయత్నిస్తు లక్ష్యం సాధించేంత వరకు సంఘర్షణ చేస్తుండాలి.

**ప్ర: మహిళా రక్షణకు అనేక చట్టాలు ఉన్నాయి కదా! అందులో ఏమైనా మార్పులు ఉంటే బాగుంటుందని భావిస్తున్నారా?**

జ: మహిళా రక్షణకు అనేక చట్టాలను ఉన్నాయి కానీ వాటిని తూచా తప్పకుండా అమలు చేయాలి అంతేకాకుండా కొత్త చట్టాలతో మహిళలకు రక్షణ,విద్య, వైద్యం పట్ల దృష్టి సారించే చట్టాలు ఉంటే బాగుంటుంది.

**ప్ర: మహిళల పట్ల సమాజ కోణం ఏదైనా మారాలని మీరు భావిస్తున్నారా?**

జ: మహిళల పట్ల సమాజ కోణంలో మార్పులు కచ్చితంగా రావాలి మహిళలను కట్టుదిట్టాల మధ్య స్వేచ్ఛ లేకుండా ఉంచకుండా వారికి పూర్తి స్వేచ్ఛను అందిస్తేనే సమాజం అభివృద్ధి జరుగుతుంది అని భావిస్తున్నాను.

**ప్ర : మీరు మహిళగా గర్వపడ్డ సందర్భం ఏదైనా ఉంటే చెప్పండి?**

జ: మహిళగా చాలా గర్వపడుతున్నాను .నా సంకల్పం నా కలలు నెరవేరాయి. నేను ఎంచుకున్న రంగంలో రాణించగలుగుతున్నానని మహిళగా నాకు చాలా ఆనందం గా ఉంది.

**ప్ర: చివరిగా ఒక ప్రశ్న మహిళా శక్తి సామర్థ్యాలు సమాజానికి ఉపయోగపడం లేదని వాదన ఉంది దీనిపై మీరేమంటారు?**

జ: మహిళా శక్తిసామర్థ్యాలు సమాజానికి ఉపయోగపడటం లేదనే విషయంలో కొంతవరకు నిజం ఉంది కానీ ఏ రోజైతే మహిళా సమర్థ్యాన్ని పూర్తి మేరకు ఉపయోగిస్తుందో ఆ రోజు సమాజ పురోగతిని సాధిస్తుంది.

# గ్రామాల అభివృద్ధికి పెద్దపీట

## ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**ప్రజానావ, ఇంద్రవెల్లి :** గ్రామాల్లో నెలకొన్న తాగు నీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, నీటి ఎద్దటి ఉన్న గ్రామాలను గుర్తించి బోరు బావులు వేస్తామని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. శుక్రవారం ముత్నూర్, ఇన్కర్ గూడ, మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ దారిలో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజలు చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో వసతులు కల్పించడానికి ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. వేసవి కాలం సమీపిస్తున్న తరుణంలో నీటి ఎద్దటి ఉన్న గ్రామాలను గుర్తించి సమాచారం అందించాలని కార్యకర్తలకు సూచించారు.ఆ గ్రామాల్లో బోరు బావులు వేస్తామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటు పడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అదిలాబాద్‌కు బదిలీ అయ్యారు. నూతన ఎస్పీగా ములుగు ఓఎస్డీగా విధులు నిర్వహిస్తున్న గీతే మహేశ్ బాబా సాహెబ్ గీతేను సిరిసిల్ల ఎస్పీగా నియమించారు.

**- ప్రజానావ, సిరిసిల్ల**

# విద్యార్థులు లక్ష్యంపై గురి పెట్టాలి

**ప్రజానావ, సిర్పూర్(టీ):** విద్యార్థి దశలోనే భవిష్యత్తులో లక్ష్యాన్ని ఉంచుకొని ఉన్నత శిఖరాలకు ఎదిగే నిర్ణయం మీ పైన ఉందని ఇంపాక్ట్ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షురాలు చెంచులక్ష్మి అన్నారు. శుక్రవారం ఆశ్రమ బాలికల పాఠశాలలో మోటివేషన్ క్లాస్‌నిర్వహించారు. పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సమయం దగ్గర పడుతుందని భయాందోళనకు గురికాకుండా మనస్సును ప్రశాంతంగా ఉంచుకొని నిర్భయంగా పరీక్షలు రాయాలని సూచించారు. ఈ సందర్భంగా సిర్పూర్ఎస్సై కమలాకర్, పాఠశాల హెచ్ ఎం చంద్రకాంత్ను సన్మానించారు. కార్యక్రమంలో ఇంపాక్ట్ ఫౌండేషన్ క్లబ్ సభ్యులు దుర్గ రాజేశ్వరి, మౌనిక, శృతి, పద్మ, సుజాత, కవిత, లక్ష్మి, విష్ణువర్ధన్, పాల్గొన్నారు.



